# ఫీజు రీయింబర్స్మెంట్ పథకం" ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర

## ABVP రాష్ట్ర కార్య సమితి సభ్యులు కార్తీక్ మాట్లాడుతు

ఏ ఎం న్యూస్, ఓయూ:

ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యనాగార్ జిల్లా హబ్సిగుడా శాక ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 10000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుధాల చెయాలి అని డీమండ్ చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతవిద్యను ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన "ఫీజు రీయింబర్స్మెంట్" పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, దీనిని ABVP తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ABVP రాష్ట్ర విశ్వవిద్యాలయాల కన్వీనర్ బి . శివ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు గౌరవ హైకోర్టు ను ఆశ్రఉంచినప్పుడు,ప్రభుత్వం ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు పదే పదే కోరినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయని కారణంగానే "విద్యార్థుల దగ్గరనుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని, ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఈ చర్యకు ఒడిగట్టిందని, ఇది రీయింబర్స్ మెంట్ పథకాన్ని బొంద పెట్టడంలో భాగమే అని అన్నారు. ఈ స్కీమ్ ద్వారా లక్షల మంది పేద వర్గాల పిల్లలు ఇంజనీరింగ్, మెడిసిన్,ఫార్మసీ, లా లాంటి కోర్సులు పూర్తిచేసి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నార న్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్యదూరం అయ్యే పరిస్థితి దాపురిం చిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి యేటా 14లక్షల మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తు న్నారని, కోర్సుల్లో ప్రవేశం పొందేటప్పుడే ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందన్న హామీ మేరకే విద్యా ర్థులు అడ్మిషన్ పొందుతారని,హామీ మేరకు ప్రవేశం పొందాక ఫీజు చెల్లించకుండా, 10000 కోట్ల రూపాయల రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను నయ వంచనకు గురి చేస్తుందన్నారు. విద్య పై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి రాష్ట్ర,దేశ అభివృద్ధికి ఉపయోగపడే మాన వవనరుల సృష్టి కోసమేనని, ఇది ఏమాత్రం ఉచిత పథకం కాదని,ఈ విషయాన్ని ప్రభుత్వం, సమాజం



అర్థం చేసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పేద విద్యా ర్థులకు విద్యాప్రదాయినిగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని BRS ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని,ఈ పథకాన్ని మాకాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని,మేము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లించడమే కాకుండా ఇంకా గొప్పగా అమలుచేస్తామని హామీ ఇచ్చారని,తీర అధికారంలోకి వచ్చాక స్వయంగా తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తి వేతకు కుట్రలు చేస్తున్నార న్నారు. నా దగ్గర పంచడానికి భూములు లేవు,కానీ జీవితాన్ని నిలబెట్టే విద్య ను మాత్రం అందిస్తానని పదే పదే వల్లే వేసే రేవంత్ రెడ్డి ఎందుకు పేద విద్యార్థుల జీవితాలతో ఆడు కుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు,సమాజం అంతా కూడా ప్రభు త్వం చేస్తున్న కుట్రలపై స్పందించాలని,ABVP ఆధ్వర్యంలో ఈ విద్యావ్యతిరేక విధానాలు అవ లంభి స్తున్న ప్రభుత్వంపై చేయబోయే ఉద్యమంలో మాతో పాటు కలిసి రావాలని పిలునిచ్చారు. విద్యా ర్థులతో గెలుక్కున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువలేదని,నీ ప్రభుత్వానికి కూడా రోజులు దగ్గర పడ్డాయని,నీ ప్రభుత్వ మెడలు వంచైనా సరే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కాపాడుకుంటామని హెచ్చరించారు.

# ఫోటో కొత్తది, ఫోటోలో ఉన్న విషయం పాతది

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




ఫోటో కొత్తది, ఫోటోలో ఉన్న విషయం పాతది అని ఏమిటి అనుకుంటున్నారా, విషయానికొస్తే గత రెండు నెలల కిందట విద్యుత్ ట్రాన్స్ఫారం మార్చడానికి సంబంధిత అధికారులు ట్రాన్స్ఫారం తట్టుకునే స్థాయి నూతన దిమ్మెను ఏర్పాటుచేసి దిమ్మ మీద ట్రాన్స్ఫారంను అమర్చారు. పని( ట్రాన్స్ఫారం దిమ్మమీద అమర్చే పని) అయిపోయింది. కానీ తవ్విన మట్టిని అలాగే ఉంచి కొత్తగా కట్టిన దిమ్మ మీద ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. వాస్తవంగా కాంట్రాక్టర్ల చే దానికి సంబంధించిన అధికారులు వారి పని ఒత్తిడి భారాన్ని బట్టి 10,15 రోజులలో ఆ మట్టిని తీసివేపిస్తారు. కానీ ఈ ఫోటోలో ఉన్న మట్టి రెండు నెలలు అయినా తీయలేదు అంటే ఏ విధంగా అర్థం చేసుకోవాలో స్థానికులకు అర్థం కావటం లేదు. ఇది ఎక్కడో కాదండోయ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్ డివిజన్ (నూతనంగా జిహెచ్ఎంసిలో కలిసిన) లోని బి బ్లాక్ లోని రామ్ రెడ్డి చికెన్ సెంటర్ పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పరిస్థితి. ఈ మట్టి ఉన్న రోడ్డు నుండి మూలమలుపు మీదుగా వెళుతూ కిందపడి గాయాలు చేసుకున్న సందర్భాలు (ద్విచక్ర వాహనం మట్టిలో కూరుకు పోయి కింద పడిన సందర్భాలు)జరిగాయని, మట్టి మట్టిలో కలిసిన గ్రనేట్ రాళ్లు, మట్టి వద్ద చెత్త, ఆ రోడ్డు నుండి వచ్చే మురుగునీరు అక్కడ జామ్ అవుతుందని, జామ్ అయిన మురుగునీరులో చెత్త కలిసి పేరుకుపోయి, ఆ చెత్త ద్వారా వచ్చే దుర్వాసన వల్ల అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. ఎ.ఎం. న్యూస్ మీడియా ద్వారా కాలనీవాసులు (స్థానికులు) సంబంధిత అధికారులను కోరేది ఏమిటంటే సమస్యను పట్టించుకోని మట్టిని తీసివేపించవలసినదిగా కోరుతున్నారు.

### ఎమ్మెల్సీతో శాఖ అధ్యక్షుడు

# షేక్ జాఫర్ తోపాటు సయ్యద్ ఆసిఫ్..

ఎ ఎం న్యూస్, అఫ్జల్గంజ్:



తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని దారు సలాం ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్ అఫెండి( ఎంఐఎం పార్టీ హైదరాబాద్ ఎమ్మెల్సీ),ని మర్యాదపూర్వకంగా కలిశారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ ఎంఐఎం పార్టీ శాఖ అధ్యక్షుడు షేక్ జాఫర్, తోపాటు సయ్యద్ ఆసిఫ్ భాయ్. సమాజ సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్న శ్రీనగర్ కాలనీ శాఖ అధ్యక్షుడు షేక్ జాఫర్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఫుల్ హసన్ ఆఫెండి కి తెలిపి వారి చేతుల మీదుగా సీఎంఆర్ లబ్ధిదారులు మహ్మద్ జహంగీర్, మహమ్మద్ హబీబ్, రఫిక్ అహ్మద్ లకు అందజేశారు.

# దుకాణాల వేలంపాట ఆపండి..

## - కొల్లూరు ఫేస్ 2లోని 117 బ్లాక్‌ల లబ్ధిదారులు..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



గత ప్రభుత్వం పేదవాళ్లకు ఇచ్చిన కొల్లూరు డబల్ బెడ్ రూమ్( సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం నూతనంగా జిహెచ్ఎంసి లో కలిసిన తెల్లాపూర్ పరిధిలోని ) ఫేస్ 1,2,3 లోని దుకాణాలను అమ్మాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించి ఈనెల( ఏప్రిల్ 2026) 17వ తారీకు వేలంపాట ద్వారా అమ్మాలని నిర్ణయించింది. ఈ దుకాణాల వేలంపాట ఆపాలని సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం కి డబల్ బెడ్ రూమ్ ఫేస్ టు వాసులు (1 నుండి 117 బ్లాక్ ల ) కలిసి వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. పేద వాళ్లకు ఇచ్చిన దుకాణాలను లబ్ధిదారులకు తెలవకుండా ఏవిధంగా అమ్ముతారు అని కొల్లూరు ఫేస్ టు వాసులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కలెక్టర్ కలిగించుకొని జోక్యం చేసుకొని, మానవతా దృక్పథంతో,మనసుతో ఆలోచించి దుకాణాల వేలంపాటను ఆపాలని కొల్లూరు ఫేస్ 2 వాసులు కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరచిన బిజెపి శ్రేణులు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్:




భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు, కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, గౌరవంతో జీవించే హక్కును కల్పించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం అంత్యోదయ సిద్ధాంతంతో చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలను చేరవేసే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈ.వి. నరేష్, కనకట్ల హరి, కండాటి నాగేశ్వర్ రెడ్డి, అంబాల రాజేశ్వర్ రావు, సాయి దత్తు, హనుమంతు ముదిరాజ్, కుమారస్వామి, ఆకుల సంపత్, ఈ.ఎల్. ప్రతాప్ కుమార్, రమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ రావు, బైరి సురేష్, రాజ్ కుమార్, భాస్కర్ గౌడ్, చిన్న, సురేష్ ముదిరాజ్, శ్యాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను ఉల్లంఘిస్తున్న బిల్డర్లపై చర్యలు తీసుకోవాలి

## - సికింద్రాబాద్ జోన్ డీసీపీకి దళిత చైతన్య సంఘం ఫిర్యాదు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :

చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న భవన నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత చైతన్య సంఘం సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితమూర్తిని కోరింది. ఈ మేరకు దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ, సభ్యులు మధుసూదన్, బాలకృష్ణలతో కలిసి సోమవారం డీసీపీని కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో కొంతమంది నిర్మాణదారులు జిహెచ్ఎంసి నిబంధనలు పట్టించుకోకుండా అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఎవరైనా జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేస్తే, వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్‌కు ఆనుకుని భారీ భవనాన్ని నిర్మించాడని తెలిపారు. జిహెచ్ఎంసి నుండి జీ ప్లస్ టూ అనుమతి తీసుకున్న ప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా పెద్ద సెల్లార్ తవ్వడంతో పాటు అదనంగా మూడు అంతస్తులు నిర్మించాడని ఆరోపించారు. ఈ నిర్మాణంపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేసి మూడు సార్లు సీజ్ చేసినప్పటికీ, నిర్మాణదారుడు వాటిని పట్టించుకోకుండా భవనాన్ని పూర్తి చేసి ఫంక్షన్ హాల్‌గా ఉపయోగిస్తున్నాడని



తెలిపారు. ఈ అక్రమ నిర్మాణంపై తాను జిహెచ్ఎంసి కమిషనర్, సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన తరువాత, సంబంధిత నిర్మాణదారుడు తనపై ఒత్తిడి తీసుకురావడానికి ఇతరులతో ఫోన్ కాల్స్ చేయించాడని నవీన్ కుమార్ తెలిపారు. తాను లొంగక పోవడంతో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జిహెచ్ఎంసి కార్యాలయం మరియు డీసీపీ కార్యాలయానికి ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. తాను దళిత వర్గానికి చెందినవాడినని, తన ఎదుగుదల పట్ల అసూయతోనే తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపి తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీపీని కోరారు. దీనిపై స్పందించిన డీసీపీ రక్షితమూర్తి, జిహెచ్ఎంసి అధికారుల నుండి భవన నిర్మాణ అనుమతుల వివరాలు సేకరించి సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నవీన్ కుమార్ వెల్లడించారు.

# అగ్నిమాపక వారోత్సవాల వాల్పోస్టర్ ఆవిష్కరణ

ఏ ఎం న్యూస్ ఓయూ:

అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన వాల్పోస్టర్, కరపత్రాలను సోమవారం ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగురం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ కార్యాలయాలు, అపార్టుమెంట్స్ షాపింగ్ కాంప్లెక్స్, జనసమర్థం గల ప్రాంతాల్లో చిన్న చిన్న మానవ తప్పిదాలతో పెద్ద పెద్ద అగ్నిప్రమాదాలు చోటు చేసుకుని ప్రాణ నష్టం. ఆస్తి నష్టం జరిగిందన్నారు. అవగాహన లేమితోనే ఈలాంటివి సంభవిస్తున్నాయన్నారు. సరైన అవగాహనతోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చునన్నారు. వారోత్సవాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజలకు పెద్ద ఎత్తును అవగాహన కల్పించాలన్నారు. దీంతో పాటుగా నివారణా చర్యలను ప్రజలకు తెలియజేయాలనీ కోరారు. హైదరాబాద్ జిల్లా అగ్నిపమాక అధికారి-2 ఏ. శ్రీదాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు కొనసాగే అగ్నిమాపక వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను తెలియజేశారు. అగ్నిప్రమాదాలు జరుగకుండా



తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి అగ్నిమాపక కేంద్రం అధికారి కె. రామకృష్ణారెడ్డి, సికింద్రాబాద్ అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్. శంకర్, అగ్నిమాపక కేంద్రం మౌలాలీ లీడింగ్ ఫైర్ ఫైటర్స్ పి. గోవిందు. ఏ. సాయికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

### డీసీసీ ప్రధాన కార్యదర్శి

# గండికోట కుమార్‌కు ఘన సన్మానం

ఏ ఎం న్యూస్, ఓయూ:



మాణికేశ్వర్నగర్కు చెందిన కాంగ్రెస్ నాయకులు, వడ్డె ఓబన్న ఉత్సవ కమిటీ మెంబర్ గండికోట కుమార్ ఇటీవల సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. ఈ సందర్భంగా ఆదివారం మాణికేశ్వర్ నగర్లో శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ ఆధ్వర్యంలో కుమార్ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ గండికోట వడ్డె సొసైటీ కార్యవర్గం పాల్గొన్నారు.

### ఓయూలో సీఎం ప్రారంభించిన

# హాస్టల్ వసతులకు నోచుకోని విద్యార్థులు..

## - ఎబివిపి ఓయూ సెక్రటరీ మోక్షిత్..

ఏ ఎం న్యూస్, ఓయూ:



ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి ప్రారంభించిన బీమా హాస్టల్ వసతులకు నోచుకోని విద్యార్థులు విద్యార్థులకు వసతి కల్పించకుండా యూనివర్సిటీ అధికారుల కుట్ర చేస్తున్నారని ఎబివిపి ఓయూ సెక్రటరీ మోక్షిత్ స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నూతనంగా నిర్మించిన భీమా హాస్టల్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి అంగరంగ ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాక పోవడన్నీ విద్యార్థి లోకాని తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. ఇప్పటికే ఉన్న పాత హాస్టల్స్ లో పైకప్పు పెచ్చులు ఊడుతూ అధ్వానంగా అగుపిస్తూ కుక్కలకు,పిల్లులకు నిలయాలుగా ఉన్నాయి. అటువంటి వాటిలో విద్యార్థులను ఉంచటం అంటే విద్యార్థుల యొక్క వసతి మరియు క్షేమం పై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు, గదుల కొరత, మౌలిక సదుపాయాలు,పరిశుభ్రత లోపం వంటి సమస్యలతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతూ కళాశాల అధికారులను ప్రిన్సిపల్‌ను ఆశ్రయించిన కొత్త హాస్టల్ ను ప్రారంభించకుండా రోజు రోజు కాలం వెల్లదియటం సిగ్గుచేటు బీమా హాస్టల్లో విద్యార్థులు లేని కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. విద్యార్థుల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన విద్యార్థుల కెపాసిటీ అనుగుణంగా బీమా హాస్టల్‌ను కేటాయించాలని ఎబివిపి ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి మోక్షిత్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎబివిపి కార్యకర్తలు బీమా హాస్టల్ ను ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేసే దిశగ అడుగులు వేస్తాం అని హెచ్చరించారు.

### విద్యలో ప్రతిభ కనబరిచిన

# పేద విద్యార్థులకు తన వంతు చేయూత

## - ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ వరగంటి శ్రీను గౌడ్

ఏ ఎం న్యూస్, ఓయూ:



విద్యలో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు తన వంతు చేయూత అందిస్తానని ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ వరగంటి శ్రీను గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహ శ్రీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు లో 470 మార్కులకు 466 మార్కులు సాధించింది. . రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన నేహశ్రీ ని వరగంటి శ్రీనివాస్ గౌడ్ అభినందించి ఐదువేల రూపాయల నగదును అందజేశారు. అనంతరం వరగంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం అభినందనీయం అన్నారు. నేహ శ్రీ మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,తొర్పునూరి రవి గౌడ్, తొర్పునూరి లింగస్వామి, తొర్పునూరి రాజు, ఉప్పుగుల అరుణ్, తొరుపునురి మల్లేష్ గౌడ్,, తొర్పునూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు..

## ఓయూలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం..

ఏ ఎం న్యూస్ ఓయూ :





ఉస్మానియా యూనివర్సిటీ హెల్త్ సెంటర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి జంగా శ్రీధర్ సహకారంతో ఓయూ జేఏసీ నాయకులు తూము నవీన్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, టీఎస్పీ జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి విద్యార్థులు అధ్యాపకుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్, రాచకొండ డీసీపీ-ఎస్.ఓ.టి మనోహర్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. సమా జంలో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు మరింత విస్తృతంగా నిర్వహిం చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభ మవుతుందని, మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వైద్య నిపుణులు తెలిపారు. జీవితం రక్షించే మొదటి అడుగు స్క్రీనింగ్ అనే విషయాన్ని వారు వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు స్క్రీనింగ్ చేయించు కోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ఇలాంటి శిబిరాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

### ఘనంగా నివాళులు అర్పించిన

# కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీ హిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్ డివిజన్, ఎస్పీఆర్ హిల్స్‌లో బీజేపీ నాయకులు కోలన్ సత్యనారాయణ మాతృమూర్తి మరణ వార్త విషయం తెలిసిన వెంటనే పార్టీలకు అతీతంగా బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి వెళ్లి వారి(కోలన్ సత్యనారాయణ) మాతృమూర్తి మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోలన్ సత్యనారాయణ కు ధైర్యం చెప్పి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మాగంటి సునీత.

